# ఎలా? ఇష్టపెట్టాలి

**మా** నాన్నగారు ఎలా ఉంటారో నాకు తెలియదు. సింహం అంటే ఎంత భయమో ఆయనంటే అంత భయం అట మా పెద్దన్నయ్యలిద్దరికీ. పెద్దన్నయ్య రెవెన్యూ ఇన్‌స్పెక్టర్. గ్రామంలో ప్రజలకు అతనంటే హడల్. చిన్నన్నయ్య కాలేజిలో ఇంగ్లీష్ లెక్చరర్. అతనంటే కాలేజిలో స్టూడెంట్స్‌కి దడ.

కానీ వీళ్ళిద్దరికీ నాన్నగారంటే చచ్చేభయం.

పెళ్ళిళ్ళూ అయ్యాక, సంపాదించుకుంటున్నా... తమ పెళ్ళాలకు మూర మల్లెపూలు తేవాలన్నా, సినిమాకు వెళ్ళాలన్నా అమ్మ ద్వారా నాన్నగారికి చెప్పించి, ముందస్తు అనుమతి తీసుకుని వెళ్ళాలి.

మా ఇద్దరు అక్కలైతే స్కూలుకు వెళ్ళి ఇంటికి తిన్నగా వచ్చేయాలి. వెళ్ళే సమయం, వచ్చే సమయాలలో తేడా వచ్చిందంటే ఆయనకు తెలిసిపోయేదట. అగ్గిమీద గుగ్గిలం అయిపోయేవారట.



కె.బి. కృష్ణ

ఇద్దరు అక్కయ్యలు, అన్నయ్యల తరువాత మూడో అన్నయ్య బొజ్జ. చిన్నప్పుడు బాగా బొజ్జ ఉండేదట. అందుకని అతనికి ఆ పేరు సార్ధక మై పోయింది. తాతగారి పేరు పెట్టారు కానీ లాభం ఏముంది? ఇక నేను... నాపేరు దేవుడి పేరు పెట్టారుట... ముసలితనంలో పుట్టేనని. పదిసార్లు పిలిస్తే దేవుడిని తలచుకున్నట్లు ఉం టుందని. కానీ నన్ను అందరూ పాపా అని పిలిచేవారు. ఇంక పుణ్యం ఎలా వస్తుంది?

అక్కయ్యలిద్దరూ హైస్కూలులో ఫస్ట్‌గా చది వేవారు.

ఓణీలు వేసుకున్నాక బయటకు పంపించ డం ఆ రోజుల్లో నేరం. నాన్నగారు ఆ నేరం చేసిన వారయ్యారు మా బంధువర్గంలో.

మా బొజ్జన్నయ్య ఒక మోస్తరుగా చదివే వాడు.

నేను మాత్రం బాగా చదివేవాడిని.

మా అమ్మ దేవతలా ఉండేదిట. అమ్మ మాకు తెలియదుగా... ఒకసారి నాన్నగారు చెప్పారు.

నాలుగున్నర అడుగుల పొడుగు, పచ్చని బంగారం రంగు శరీరం, కాశిపోసి కలుపుకొన్న కలనేత చీరలో, పసుపు రాసిన ముఖంలో నుదు ట అంతా ఆక్రమించేసుకునే పెద్ద కుంకుమ బిందీతో పిచ్చికలాగా ఉండేదిట. ఈమేనా ఇంత మందిని కన్నది? అనేవారుట మా చుట్టాలం దరూ.

అమ్మ ఎంతమందిని కన్నదో తెలియదు గానీ మేము ఆరుగురం మాత్రమే మిగిలేం. కడుపు శోకం మిగిల్చి వెళ్ళిపోయిన వాళ్ళుగాక.

వంకాయ - పచ్చి పులుసు, కాకరకాయ - బెల్లం పెట్టిన పులుసు, బెండకాయ పులుసు కూర, గుత్తి వంకాయ కూర వంటి కూరలు వంటలో భాగమైన రోజున అమ్మ కుళ్ళికుళ్ళి ఏడ్చేదట.

ఎందుకంటే పోయిన వాళ్ళల్లో ఎవరో ఒకరు ఆ కూరలు ఇష్టంగా తినేవారుట.

అందుకే తల్లి దైవం కదూ...

అలాంటి అమ్మ మాకు కనిపించకుండా పోయింది.

నేను, బొజ్జ అన్నయ్యా అమ్మ ప్రేమను రూచి చూడలేని దౌర్భాగ్యులమయ్యాం.

అమ్మ పోయేక -

సింహం లాంటి నాన్నగారు కన్నతల్లిలాగా సౌమ్యంగా, మెత్తగా, మరీ మెతకగా అయి పోయారు. ఒక రోజున...

నన్ను, మా బొజ్జన్ననూ మా అమ్మ పడు కునే పందిరి పట్టె మంచం మీద చెరో ప్రక్కనా సర్దుకు పెట్టుకుంటే -

కాస్సేపట్లో తినేసే సింహం ప్రక్కన పడు కున్న మేకపిల్లల్లా భయపడి ఛస్తున్నాం మేము.

వణికిపోతున్న నన్ను పొదివి పట్టుకుని, "భయపడకు పాపా... నేనే మీ అమ్మని, నాన్న నీ" అంటున్న ఆయన్ని గట్టిగా కౌగలించుకుని ఏడ్చేశాం ఇద్దరం.

అప్పుడు చూసాను నాన్నగారిని.

సినిమాల్లో విలన్ ఆర్. నాగేశ్వరరావు లాగా ఆరడుగుల పొడుగు, చామన చాయ. బలిష్ట మైన కండలు తిరిగిన శరీరం, పెద్ద కళ్ళు, ముక్కు. అలాంటాయన కోపంతో ఉంటే ఎదు రువెళ్ళడమే...?

పెద్ద పందిరి పట్టె మంచం మాకు ఒక చల్లని పెద్ద కుటీరంలా అనిపించేది. నేను,

బొజ్జన్నా స్కూలుకి వెళ్తున్నాం.

ఆరు నెలల పరీక్షల్లో ఫస్ట్ వచ్చానని ఒక రోజు సంతోషంతో నాన్నగారి దగ్గరకు ప్రోగ్రెస్ రిపోర్ట్ తీసుకుని పరుగుతో వెళ్ళాను. తలుపు చాటున బొజ్జ అన్నయ్య... తక్కువ మార్కు లొచ్చాయి మరి. భయంగా ఉంది వాడికి.

నాన్నగారు ఎంతో సంతోషంతో నన్ను ఎత్తు కుని ముద్దులు పెట్టేసుకుని, "అరేయ్ పాపా... నువ్వు పెద్ద ఆఫీసరు అవ్వాలిరా నాలాగే" అంటూ చేతిలో పెద్ద రూపాయికాసు పెట్టారు.

నాన్నగార్ని అందరూ సింహం అంటారే-

ఏమిటి ఇంత మంచివారినా? అనిపిం చింది.

ఆయనంటే ఇష్టం లేని వాళ్ళంటారేమో -

నా చిన్నారి జీవితంలో బరువైన పెద్ద రూపాయికాసుని చొక్కా జేబులో పడిపోకుండా అరచేత్తో గట్టిగా పట్టుకుని రోడ్డు మీదకు వచ్చాను. ఏంకొనుక్కోవాలి?

ఒక అణాకు పన్నెండు మరమరాల బెల్లం ఉండలు కొనేసి, ఒకటి నేను తినేసి, మిగతావి స్నేహితులకు ఇచ్చేశాను.

తినేశాం అందరం...

మరో అణాకి ఇరవై పాకం జీళ్ళు కొని, నేను తిని, మళ్ళీ స్నేహితులకి ఇచ్చేశాను. వాళ్ళూ తింటూనే "అరేయ్ ఇంత డబ్బెక్కడిది. దొచ్చేశావా?" అని అడిగారు.

"కాదురా... ఆరునెలల పరీక్షల్లో క్లాస్ ఫస్ట్ వచ్చేనని మా నాన్నగారు బహుమతి ఇచ్చారు రా–" అన్నాను. ముఖం అంతా ఆనందంతో ఉబ్బిపోయినట్లనిపించింది నాకే. గాలిలో తేలి పోతోంది శరీరం.

## బ్రెయిన్ టీజర్స్

### ఓ...యస్... చేయొచ్చు

రెండు అగ్గి పుల్లలతో వాటిని విరవకుండా, బల్లమీద ఒక చతురస్రాన్ని రూపొందించ గలరా?

---

చేయవచ్చు. టేబుల్ చివర్నగల రెండు అంచులని రెండు భుజాలుగా తీసుకుని, మిగిలిన రెండు అగ్గిపుల్లల్నీ అక్కడుంచి చతురస్రం చేయవచ్చు.

"మరింకా పధ్నాల్గణాలు ఉన్నాయి ఏం చేస్తావు?" అడిగారు.

"అదే ఆలోచిస్తున్నాను ఎలా ఖర్చు పెట్టా లో..." అన్నాను.

"అవును ఎలా ఖర్చుపెట్టాలి? జేబు నిండా పధ్నాల్గణాల కాసులు బరువుగా ఉన్నయి... ఎలా ఖర్చుపెట్టాలి?" అనుకుంటున్నాను.

* * *

"చాల్లెండి... లేవండి. మరీ చిన్నపిల్లలై పోతున్నారు. ఏమిటీ కలలో లాటరీ ఏమైనా తగిలిందేమిటి? ఎలా ఖర్చుపెట్టాలని పలవరి స్తున్నారు? నాకు ఇచ్చేస్తే బంగారం కొని, నెక్లె సు, అరవంకీలు, గాజులు, వడ్డాణం చేయిం చేసుకుంటాను" అంటోంది నా శ్రీమతి.

పంధొమ్మిది వందల ఏభై నాలుగులో స్వర్గ స్తులైన నాన్నగారు కలలో కనిపించడం, నాన్న గారి ప్రేమాభిమానాలు పండిన గుండెలనిండా నింపిన నామదిలో కొన్ని క్షణాలు పండిన కల నిజమైతే -

"ఎక్కడున్నారు నాన్నగారూ... అమ్మ వద్ద నేనా?" నా మనసు నిట్టూర్చింది బాధతో...